بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ    وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْد

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 24.03.2023 (Telugu)**

## హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం రచనల ఆధారంగా జుమా అధ్యాయపు ఆరంభ సూక్తుల విశ్లేషణ, వాగ్దత్త మసీహ్ కాలపు సంకేతములు పాకిస్తాన్, బుర్కినాఫాసూ, బంగ్లాదేశ్ అహ్మదీయులకై మరోసారి దుఆ పిలుపు

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 24.03.2023 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ ۙ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ అల్‌జుమా అధ్యాయపు ఈ క్రింది సూక్తులను పఠించి, అనువాదము వినిపించిరి.

هُوَ الَّذِیۡ بَعَثَ فِی الۡاُمِّیّٖنَ رَسُوۡلًا مِّنۡهُمۡ یَتۡلُوۡا عَلَیۡهِمۡ اٰیٰتِهٖ وَیُزَکِّیۡهِمۡ وَیُعَلِّمُهُمُ الۡکِتٰبَ وَالۡحِکۡمَةَ ٭ وَاِنۡ کَانُوۡا مِنۡ قَبۡلُ لَفِیۡ ضَلٰلٍ مُّبِیۡنٍ۔ وَّاٰخَرِیۡنَ مِنۡهُمۡ لَمَّا یَلۡحَقُوۡا بِهِمۡ ؕ وَهُوَ الۡعَزِیۡزُ الۡحَکِیۡمُ۔

అనువాదము: ఒక నిరక్షరాస్య జాతి వద్దకు దానిలో నుండియే ఒక వ్యక్తిని ప్రవక్తగా చేసి నియమించిన వాడే అల్లాహ్. (అతడు నిరక్షరాస్యుడైనను) వారికి అల్లాహ్ ఆదేశాలను వినుపించును. వారిని పరిశుభ్ర పరచును. వారికి గ్రంథము, వివేకము నేర్పును. వారు ఇంతకు పూర్వము స్పష్టమగు దుర్మార్గములో నుండిరి. వీరు గాక, వీరితో ఇంత వరకు కలియని మరొక జాతిలో కూడ అతడు ఇతనిని పంపును. అతడు శక్తిమంతుడు, వివేక వంతుడు.

మార్చి 23వ తేదీని అహ్మదియ్య జమాఅత్‌లో వాగ్దత్త మసీహ్ దినోత్సవముగా జరుపుకుంటారు. అల్లాహ్ తఆలా తన వాగ్దానము, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీల ప్రకారము పంపిన ఈ కాలపు ఇమామ్, మసీహ్ మౌఊద్, మహ్దీ మాహూద్‌ను స్వీకరించుటకు మనందరిని అనుగ్రహించినందుకు మనమెంతో అదృష్టవంతులము. 1889 మార్చి 23వ తేదీన వారు (అ) లుధ్యానా నగరములో బైఅత్ ప్రతిజ్ఞ తీసుకొని వినమ్రుల సంఘమును స్థాపించారు. నేను పఠించిన అల్ జుమా అధ్యాయపు సూక్తులలో హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసుని రాక, అతని ద్వారా ఒక జమాఅత్ (సంఘము) స్థాపించబడు శుభవార్త అందించబడెను. ఇంకా అనేక సూక్తులు, హదీస్‌లలో సైతం ఈ శుభవార్త లభిస్తుంది. వీటి వివరణలో ప్రస్తావించబడిన ఈ సూక్తుల విశ్లేషణ, అవతరించే మసీహ్ మౌఊద్ వివిధ సంకేతములను ఇప్పుడు నేను ప్రస్తావింతును. హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ) పదములలోనే ప్రస్తావింతును. వారి ప్రకటన ఏముండెనోనని కూడ వారి (అ) పదములలో ప్రవేశపెట్టెదను.

ఈ సూక్తుల విశ్లేషణలో హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ) ఇట్లనిరి. ఈ సూక్తి ముఖ్యమైన ఉద్దేశము ఏమనగా ప్రజలు విద్య, విజ్ఞానమును కోల్పోయిన సమయములో దేవుడు ప్రవక్తను పంపెను. మానవ

ఆత్మ సంపూర్ణత పొందు, మానవుల కోరికలు పరిపూర్ణ దశకు చేరుకొనుటకు కావలసిన ధార్మిక, వివేకవంతమైన జ్ఞానములు పూర్తిగా కనుయరుగై పోయెను. అటువంటి సమయములో అల్లాహ్ తఆలా తన నిరక్షరాస్యుడైన ప్రవక్తను పంపెను. ఆ ప్రవక్త ప్రజల మనసులను పవిత్రం చేసెను, గ్రంథ విద్యలు, వివేకములతో వారిని పూరించెను. అనగా సంకేతములు, మహిమలతో వారిని సంపూర్ణ నమ్మక స్థాయికి చేర్చెను. ఇంకా ఇట్లనిరి. తుది కాలములో మరో జాతి అవతరించును. ఆ జాతీయులు కూడ పరమ దుర్మార్గము, అంధకారములో ఉందురు. అప్పుడు అల్లాహ్ తఆలా వారిని కూడ అనుచరుల వలె మార్చును. తుదకు వారి సత్యము, నమ్మకము కూడ అనుచరుల సత్యము, నమ్మకము వలె మారును. సరియైన హదీస్‌లో ఇట్లు గలదు. ఈ హదీస్ సందర్భమున మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సల్మాన్ ఫారిసీ (రజి) భుజముపై తమ హస్తము వాల్చి ఇట్లనిరి. لَوْ كَانَ الْاِيْمَانُ مُعَلَّقًا بِالثُّرَيَّا لَنَالَه رَجل من فارس అనగా విశ్వాసము ఆకాశ నక్షత్రము వరకు లేచిపోయినను దానిని పారసీక ప్రజలలో ఒక వ్యక్తి మరల ప్రజలకు అందించును. ఆ కాలము గురించి ఇట్లు తెలుపబడెను. పవిత్ర ఖుర్‌ఆన్ ఆకాశానికి లేచిపోవును. ఈ కాలమే మసీహ్ మౌఊద్ కాలము. ఈ పారసీక వంశస్తుని పేరే మసీహ్ మౌఊద్.

ఇట్లనిరి. ఈ సూక్తి భావమేమనగా పరమ అంధకారము తర్వాత సన్మార్గము, వివేకమును పొందువారు, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మహిమలు, అద్భుతములను దర్శించు వారు రెండు జాతీయులే. మొదటివారు అనుచరులు కాగా రెండవ వారు అనుచరుల వలె నుండు మసీహ్ మౌఊద్ జాతీయులు. ఎందుకనగా ఈ జాతి కూడ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అద్భుతములను దర్శించును. ఇప్పుడు ఇలాగే జరుగుతుంది. పదమూడు వందల సంవత్సరముల అనంతరం మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అద్భుతముల తలుపు తెరుచుకొనెను. హదీస్ దారె ఖుత్నీ, ఫతావా అబ్నె జరీర్ ప్రకారము రమజాన్‌లో సూర్య, చంద్ర గ్రహణను ప్రజలు స్వయంగా తమ కండ్లారా తిలకించిరి. ఇలాగే మహ్దీ, మసీహ్ మౌవూద్ హయాంలో తోక చుక్క వెలువడుననే సంకేతమును కూడ అది బహిర్గతమైనట్లు వేలాది మంది దర్శించుకొనిరి. ఇలాగే అగ్ని జ్వాలను కూడ ప్రజలు ప్రత్యక్ష్యంగా చూసిరి. అనుచరులు మహిమలను చూసినట్లే దేశములో రైలు సిద్ధమగుట, ఒంటెలు నిరుపయోగంగా మారుట వంటి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మహిమలు ఈ కాలములో చూడబడెను. అందుకే వైభవోపేతుడైన అల్లాహ్ తఆలా ఈ చివరి జాతిని **మిన్‌హుమ్** (వారిలో నుండే) అనే పదముతో గుర్తించెను. తద్వారా మహిమలను తిలకించుటలో వీరు కూడ అనుచరుల వలె వుందురని సంజ్ఞ చేసెను. పదమూడు వందల సంవత్సరములలో ప్రవక్తుత్వ పద్ధతిలో ఉన్న ఇటువంటి కాలమును ఎవరు పొందినారో ఆలోచించండి.

మన జమాఅత్ అనేక విధాలుగా అనుచరుల జమాఅత్‌ను పోలి వున్నది. వారు దేవుని సంకేతములు, తాజా సహాయములతో కాంతి, నమ్మకమును అనుచరుల వలె పొందినారు. ప్రజల నిందలు, అవహేళన, ఎగతాళి, దూషణలు, తెగతెంపుల బాధలను అనుచరులు భరించినట్లే వారు దైవ మార్గములో భరిస్తున్నారు. అనుచరులు పొందినట్లే వారు దేవుని సంకేతములు, ఆకాశ సహాయముతో పవిత్ర జీవితమును పొందుతున్నారు. అనుచరులు రోధించినట్లే వారిలో చాలా మంది నమాజులలో రోధిస్తారు, సాష్టాంగముల లో నుదుటి స్థానములను కన్నీటితో తడుపుతున్నారు. అనుచరులు సత్కరించినట్లే వీరిలో చాలా మంది సువార్తవాణితో సత్కరించబడుతున్నారు. ఈ జమాఅత్ అనుచరులను పోలి వున్నట్లు ఈ జాతి ఇమామ్ కూడ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను పోలి ఉన్నాడు. మహ్దీ మాహూద్ వారు సల్లంను పోలి

ఉండునని స్వయంగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం లక్షణమును తెలిపిరి. రెండు పోలికలు అతనిలో వుండును. ఒక రకంగా అతడు మసీహ్ (ఈసా)ను పోలి వుండును. అందుకే అతడు మసీహ్ అనబడును. ఇలాగే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను పోలి ఉన్నందున అతడు మహ్దీ అనబడును.

తమ ప్రకటన గురించి వారిట్లనిరి. ఈ కాలము వివిధ పాపములు, నేరములు, దుష్టత్వములతో నిండి వున్నట్లు చూసి సత్య ప్రచారము, సంస్కరణ కొరకు అల్లాహ్ తఆలా నన్ను ఈ కాలములో పంపెను. ఈ కాలముతో ప్రజలు 13వ శతాబ్దమును ముగించుకొని 14వ శతాబ్దములో చేరినారు. అప్పుడు నేను దైవాదేశముతో రచనలు, కరపత్రాలు, ప్రసంగముల ద్వారా ఈ శతాబ్ద ఆరంభములో ధర్మ నవీకరణ కొరకు అవతరించే ముజద్దిద్ (సంస్కర్త) నేనే, ప్రపంచములో కనుమరుగైన విశ్వాసమును మరల స్థాపించువాడిని నేనే అని ప్రజలలో బహిరంగంగా ప్రకటించడం మొదలు పెట్టాను.

అవతరించబోవు మసీహ్ మౌవూద్ (అ) వారే అనుటకు నిదర్శనము ఏమిటి! ఈ విషయమును తెలుపుతు వారు (అ) ఇట్లనిరి. దీనికి జవాబు ఏమనగా ఏ కాలము, ఏ దేశము, ఏ నగరములో మసీహ్ మౌవూద్ అవతరించునోని పవిత్ర ఖుర్ఆన్, హదీస్‌ల ద్వారా రుజువగుతుందో, మసీహ్ మౌవూద్ అసలైన ఉద్దేశముగా మసీహ్ ప్రత్యేక కార్యక్రమములుగా తెలుపబడెనో, మసీహ్ మౌవూద్ కాలములో సంభవించే భూమ్యాకాశ విపత్తులను మసీహ్ మౌవూద్ రాకకు గుర్తులుగా తెలుపబడెనో, ఏ విద్యలు, జ్ఞానములను మసీహ్ మౌఊద్ ప్రత్యేకతగా నిర్ణయించబడెనో వాటన్నిటిని అల్లాహ్ తఆలా నాలో, నా కాలములో, నా దేశములో ఏకము చేసెను. జమాఅత్ (సంఘము) అభివృద్ధి గురించి వారు (అ) ఇట్లు తెలిపిరి. నేటికి 23 సంవత్సరముల క్రితం బరాహీనె అహ్మదియ్య (పుస్తకము)లో ఈ దైవవాణి ఉన్నది. అనగా ఈ సంఘమును అంతమొందించుటకు ప్రజలు ప్రయత్నింతురు. ప్రతి కుట్రను ఉపయోగింతురు. కాని అల్లాహ్ తఆలా సదా ఈ సంఘమునకు సహకరించును. నేడు కూడ ఈ పరంపర కొనసాగుతుందని హుజూరె అన్వర్ తెలిపిరి.

బరాహీనె అహ్మదియ్యలో హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ (అ)కు అల్లాహ్ తఆలా ఇట్లు తెలిపెను. సాహిత్య, వాక్చాతుర్య చెలిమలు నీ నోటి గుండా వెలువడును. ఈ సంకేతమునకు హుజూర్ (అ) పుస్తకములే నిలువెత్తు సాక్ష్యము. అనేక పుస్తకములను అరబీలో రచించి వేలాది రూపాయల నగదు పురస్కారమును ప్రచురించినను ఏ ఒక్కరు కూడ పోటీకి రాలేదు.

దుఆ ఆమోద సంకేతముల గురించి హుజూరె అన్వర్ హైద్రాబాద్ దక్కన్ నివాసి అయిన ఒక విద్యార్థి అబ్దుల్ కరీం తండ్రి ఆబ్దుర్రహ్మాన్ ఉదాహరణను ఇట్లు తెలిపారు. అతడు విద్యాభ్యాసం కొరకు ఖాదియాన్‌కు వచ్చెను. అతడిని పిచ్చి కుక్క కరిచెను. సాధ్యమైన చికిత్సలన్ని చేయబడినను వైద్యులు నిరాశను వ్యక్తపరచిరి. అప్పుడు వారు (అ) ఎంతో దుఃఖముతో అల్లాహ్ తఆలాతో దుఆ చేసిరి. ఆ సందర్భములో దుఆ ఆమోద ప్రత్యేక పరిస్థితి కూడ ఏర్పడినది. కావున కాసేపటిలోనే విద్యార్థి ఆరోగ్యము మెరుగు పడడం మొదలయ్యెను. కొన్ని రోజులలో అతడు పూర్తిగా కోలుకొనెను.

హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ దైవ సహాయ సంకేతముల ప్రస్తావనలో భాగంగా డాక్టర్ ఎలగ్జాండర్ డోయి, గులాం దస్తగీర్ కసూరీ, చరాఘ్‌దీన్ జమూనీ వంటి ఉదాహరణలను ప్రస్తావించారు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. అవతరించు మసీహ్, మహ్దీ అవతరించెనని, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వచ్ఛమైన బానిస వీరేనని, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము

ప్రకారము వీరి బైఅత్ చేయవలెననే ఈ వాస్తవమును నేడు ముస్లిములు అర్థము చేసుకున్నచో ముస్లిములు ప్రపంచములో తమ వైభవమును మరల స్థాపించుకొందురు. లేనిచో ఇప్పుడున్న పరిస్థితే కొనసాగును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. రమజాన్ మాసములో అహ్మదీయులు తమ కొరకు దుఆ చేస్తున్నప్పుడు జమాఅత్ అన్ని రకాల కుట్రల నుండి రక్షణ పొందాలని కూడ దుఆ చేయండి, ముస్లిం సమాజము కొరకు కూడ దుఆ చేయండి. అల్లాహ్ తఆలా వారికి సద్బుద్ధి ప్రసాదించుగాక! వారిని అంధకారముల నుండి బయటికి తీయుగాక! ఖత్మె నబువ్వత్ స్థాయిని నిజమైన రీతిలో అర్థము చేసుకొనువారు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ మసీహ్ మౌవూద్, మహ్దీ మహూద్, వారి జమాఅత్ మాత్రమేనని వారికి అవగతం అగుగాక!

పాకిస్తాన్ అహ్మదీయులు ప్రత్యేకంగా తమ దేశము కొరకు కూడ దుఆ చేయవలెను. పాకిస్తాన్ అహ్మదీయుల కొరకు కూడ దుఆ చేయవలెను. కుట్రదారులు, దుష్టులు, స్వార్థపరులైన నాయకుల నుండి దేశమును అల్లాహ్ రక్షించుగాక! ఇదే విధంగా బుర్కినాఫాసూ అహ్మదీయుల కొరకు దుఆ చేయండి. ప్రతి మోసము నుండి అల్లాహ్ తఆలా వారిని రక్షించుగాక! బంగ్లాదేశ్ అహ్మదీయులను కూడ ప్రత్యేకంగా తమ దుఆలలో గుర్తుంచుకోండి. ప్రతి శుక్రవారము ఏదో ఒక ప్రమాదము వస్తుంది.

ప్రపంచములోని అహ్మదీయుల కొరకు కూడ దుఆ చేయండి. ప్రతి కుట్రతో ప్రతి అహ్మదీయున్ని అల్లాహ్ తఆలా రక్షించుగాక! ప్రతి అహ్మదీకి స్థిరత్వము ప్రసాదించుగాక! విశ్వాసము, నమ్మకములో పెంచుగాక! ప్రపంచము వినాశనము నుండిడి దూరముండవలెనని కూడ దుఆ చేయండి. నేటి పరిస్థితులను చూసినచో ప్రపంచము వినాశన ద్వారమున నిలిచి ఉన్నది. బాహ్య యుద్ధముల వైపు దూసుకుపోతున్నది. దీని వలన కూడ వినాశనము సంభవించును. దుష్ప్రవర్తనలు కూడ తారాస్థాయికి చేరినవి. వీరు అల్లాహ్ తఆలా నుండి ఎంత దూరమగుతున్నారనగా తద్వారా వీరు అల్లాహ్ తఆలా ఆగ్రహమును రెచ్చగొట్టువారు కాకూడదని, దీని వలన వీరిపై అల్లాహ్ తఆలా శిక్ష పడకూడదని దుఆ చేయండి. అల్లాహ్ తఆలా ప్రతి నష్టము నుండి అహ్మదీయులను రక్షించుగాక! తమ బాధ్యత, కర్తవ్యమును నెరవేర్చుటకు అల్లాహ్ తఆలా అహ్మదీయులను అనుగ్రహించుగాక! వారిని అన్ని రకాల విపత్తుల నుండి రక్షిస్తు తన రక్షణ కల్పించుగాక! (ఆమీన్)

ఖుత్బా చివరలో హుజూరె అన్వర్ అల్‌ఫజల్ ఇంటర్నేషనల్ దినపత్రికగా వెలువడునని ప్రకటించి, దీనిని చదవాలని, కొనాలని పిలుపునిస్తు అల్‌ఫజల్ వ్యాసకర్తల కొరకు దుఆలు కూడ చేసిరి.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ
اَعْمَالِنَا مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ وَنَشْهَدُ اَنْ لَّا اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ يَعِظُكُمْ
لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*